

మనం
కడప | అన్నమయ్య



# శ్రీ సీతారాముల కల్యాణంలో భక్తజన సందోహం



**దాదాపు 80 వేల మంది భక్తులు**
**టీటీడీ-ప్రభుత్వ సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు**
**సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రామభక్తులు : ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**



ఒంటిమిట్ట ఏప్రిల్ 01(మనం న్యూస్)

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో దాదాపు 80 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. టీటీడీకి చెందిన అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశాయి. ఈ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణ వేదిక ప్రాంగణంలో విశాలమైన 121 గ్యాలరీలను ఏర్పాటు చేసి, భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని కల్యాణోత్సవాన్ని వీక్షించేలా చర్యలు తీసుకున్నారు.

కల్యాణానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణాలను టీటీడీ అందించింది.

ప్రతి భక్తుడికి లెమన్ రైస్, కేసరి, బిస్కెట్ ప్యాకెట్, మ్యాంగో జ్యూస్, వాటర్ బాటిల్, స్వీట్, కారా పదార్థాలతో కూడిన కిట్‌ను అందజేశారు.

గ్యాలరీలలో భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు పంపిణీ చేశారు.

నడిచి వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో, ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేలా ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. పానకం, మజ్జిగ, చలివేంద్రాలు, వాటర్ కూలర్లు, సిబ్బంది అందుబాటులో ఉంచారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 21 ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు.

అలాగే ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు టీటీడీ 20 ఉచిత బస్సులను నడిపింది.

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు 13 వైద్య శిబిరాలు, 35 మంది వైద్య నిపుణులు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 8 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి అవసరమైన వైద్యసేవలు అందించారు.

పారిశుద్ధ్య పరిరక్షణలో భాగంగా 250 మరుగుదొడ్లు ఏర్పాటు చేసి, 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించారు.

సుమారు 2,600 మంది శ్రీవారి సేవకులు, ప్రభుత్వ, పోలీస్, టీటీడీ సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించారు.


శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ఎస్వీబీసీ ద్వారా హెచ్‌డీ నాణ్యతతో ప్రసారం చేయగా, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు వీక్షించి ఆధ్యాత్మికానందాన్ని పొందారు.


















# ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన


**సీఎం నారా చంద్రబాబు నాయుడు**

**జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కళ్యాణ వేదిక**

**శ్రీరాముడు, శ్రీవారి అనుగ్రహంతో ప్రజా రాజధానిగా అమరావతి**

ఒంటిమిట్ట ఏప్రిల్ 01(మనంన్యూస్): ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి సన్నిధిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల దివ్యకళ్యాణోత్సవం అనంతరం కళ్యాణ వేదిక వద్ద భక్తులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదాలతో ముఖ్యమంత్రి వేదికపై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒంటిమిట్ట శ్రీరాముడు మరియు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండరామాలయాన్ని టీటీడీ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. టీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసే బిల్లుకు ఆమోదం లభించినట్లు వెల్లడించిన ముఖ్యమంత్రి, దేవేంద్రుడు పాలించిన దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజల రాజధానిని అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. కళ్యాణ వేదిక వద్ద భారీగా తరలివచ్చిన భక్తజన సమూహం మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి పార్టీ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి



పుల్లంపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్) పుల్లంపేట మండల పరిధిలోని పివి జి పల్లి గ్రామపంచాయతీ లోని కొండంపల్లి అరుంధతి వాడలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ 30 రూపానంద రెడ్డి ,ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మండల అధ్యక్షులు కాపర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు ,ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన వృద్ధాప్య పెన్షన్లు అంచెలంచెలుగా పెరుగుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 4000 రూపాయలకు పెంచి విభిన్న ప్రతిభావంతులకు 6000 అలాగే 10,000 రూపాయల చొప్పున అందచేస్తున్న ఘనత భారతదేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిందని అన్నారు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందచేయటం జరిగింది అన్నారు అర్హులైన వారిలో దలవాయిపల్లికి చెందిన కల్లెం కమలమ్మకు 4,327 టీ కమ్మపల్లి చెందిన వసంతమ్మ కు45700 ఎగువ రెడ్డిపల్లి వెంకటయ్యకు51,084 ఎగువ రెడ్డిపల్లి కి చెందిన వెంకటయ్య 5,1084 రెడ్డిపల్లి పేటకు చెందిన రొంపిచర్ల లక్ష్మమ్మ43,584 అప్పయ్య రాజుపేటకు చెందిన షేక్ సబిరా42,378 పుల్లారెడ్డిపల్లికి చెందిన రామబోయిన పుల్లయ్య కు55,073 తిప్పాయపల్లకు చెందిన ఎన్ సుబ్బారెడ్డి1,15,699 విలువైన చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అవసరంలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలబడటం మా ప్రభుత్వం బాధ్యత అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బుజ్జి, బాబు పోలూరు కృష్ణమ నాయుడు, పోలి జగదీశ్ రెడ్డి ,బాసినేని మనోహర్ నాయుడు, అల్లూరి నాగరాజు ,కొండపల్లి మల్లీ ఎన్డీఏ కోటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



## అప్పయ్య రాజుపేట సర్పంచి వార్డు సభ్యులకు సన్మానం

పుల్లంపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్) పుల్లంపేట మండలంలోని అప్పయ్య రాజుపేట గ్రామపంచాయతీలోని సర్పంచి వార్డు సభ్యులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా మంగళవారం మండలాధికారి జయశ్రీ గ్రామపంచాయతీ లోని సర్పంచ్ , ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా, సర్పంచ్ వార్డు సభ్యులకు శాలువాలు పూలమాలలతో వారిని సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచి సునీత ,ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తాక్, సెక్రటరీ ఎలిజబెత్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రమాదవశాస్తూ ద్విచక్ర వాహనం నుంచి కిందపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



ముద్దనూరు, ఏప్రిల్, 01, (మనం న్యూస్): ముద్దనూరు - పులివెందుల ప్రధాన జాతీయ రహదారిలోని నల్లబల్లె వంక సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు కిందపడి తలకు కాళ్లకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని హుటాహుటిన ప్రథమ చికిత్స అందిస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కొరకు కర్నూలు పట్టణంలోని అమీలియా వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని అరవేటి పల్లె గ్రామానికి చెందిన బొల్లకొండ చంద్రశేఖర్(26)కు, తలుపుల మండలం, వేముల గండి గ్రామానికి చెందిన సారే నాగజ్యోతి తో సంవత్సరం క్రితమే వివాహం అయ్యి, భార్య 8 నెలల గర్భవతి కావడంతో పుట్టబోయే బిడ్డ తల్లి గర్భంలో ఉండగానే తండ్రి మృతి చెందడంతో కుటుంబ సభ్యులలో, గ్రామస్తులలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై బుధవారం నాడు భార్య సారే నాగజ్యోతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించాలి

### - జేసీ గోవిందరావు



పెనగలూరు(ఏప్రిల్ 01), మనం న్యూస్: ప్రజల సమస్యలను అధికారులు వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తిరుపతి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన పెనగలూరు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించి సిబ్బంది కి పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు. రెవిన్యూ రికార్డులు గదిని పరిశీలించారు. కార్యాలయం వర్షం వచ్చినప్పుడు తడుస్తున్నదని గమనించినట్లు తెలిపారు. కొత్త బిల్డింగ్ ఏర్పాటు కోసం అధికారులతో చర్చిస్తామని పేర్కొన్నారు. నారాయణ నెల్లూరు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి లబ్ధిదారులకు నగదు ను అందించారు. రీ సర్వే ను పొరపాటు లేకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో విజయారావు, ఆర్ ఐ రామ్మోహన్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఆమోదం అభినందనీయం

### టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి



చిట్వేలి ఏప్రిల్ 1 మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ను శాశ్వత రాజధానిగా కేంద్ర పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయమని తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో బుధవారం ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ కు రాజధాని ఏర్పాటు చేసే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి అమరావతి రాజధాని గా ప్రతిపాదించి కొన్ని రకాల పనులు కూడా నిర్వహిస్తే, అనంతరం 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారని వివరించారు. ప్రస్తుతం మార్చి 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరావతి ఏకైక రాజధాని అంటూ తీర్మానం చేసి పార్లమెంటు కు పంపామని తెలిపారు. పార్లమెంటులో బిల్లు పాస్ అయితే ఇక ఏపీకి అమరావతే ఏకైక శాశ్వత రాజధాని అని వివరించారు. అమరావతి రాజధాని కోసం రైతులు త్యాగం చేసిన చరిత్రను పార్లమెంటులో తెలియజేసి బిల్లు పాస్ అవ్వడానికి కృషిచేసిన కూటమి ఎంపీలకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, అమరావతి రైతులకు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే కూటమి ప్రభుత్వం ఆశీర్వాదంతో తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్న టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డికి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## షేక్ కరిముల్లా ని పరామర్శించిన టిడిపి ఇంచార్జ్, కూడా ముక్కా రూపానంద రెడ్డి





చిట్వేలీ ఏప్రిల్ 1 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి పట్టణానికి చెందిన ఫెర్టిలైజర్ ఎరువుల అంగడి యజమాని షేక్ కరిముల్లా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో హార్ట్ ఆపరేషన్ చికిత్స పొంది వారి నివాసం చిట్వేలి పట్టణానికి వచ్చి కోలుకుంటున్న సందర్బంగా విషయం తెలుసుకున్న రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా షేక్ కరిముల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయం ఎప్పుడైనా అందుబాటులో ఉంటుందని వారికి, వారి కుటుంబానికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహ, టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జనసేన నాయకులు మాదాసు నరసింహ, చిట్వేలి 1.పట్టణ ఎంపీటీసీ బండారు గుండయ్య కుమారుడు శివ మణికంఠ, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రాజు, వెంకటసుబ్బారెడ్డి, బొంతల నాగేశ్వర, ఆదినారాయణ, పలువురు ముస్లిం సోదరులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, మనం న్యూస్: మనం న్యూస్: రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు లబ్ధిదారులకు వరం లాంటిదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 27 వ వార్డులో బుధవారం జిల్లా పార్లమెంట్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు అందించి లబ్ధిదారుల అవసరాలు తీర్చుకునే వెసలుబాటు కల్పిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబిబుల్లా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, బచ్చల ప్రతాప్, భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి, కామిశెట్టి బాబు పగిడాల దస్తగిరి రిటైర్డ్ ఎస్సై శివశంకర్ బిజేపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, మాజీ కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, జిలాన్, కమాల్ బాషా, సాలన్న, జింకా రామకృష్ణ, తలారి రమేష్, డీలర్ కాచన శ్రీనివాసుల రెడ్డి, వార్డు నాయకులు తలారి మట్టేసు, మోష, జాషువ, తలారి ఓబులేసు, పెద్దన్న, రంగడు, తలారి సన్నీ, చిన్న, శ్రీకాంత్, శివారెడ్డి, బాలుడు, తన్ని, చరస్థిరాస్తులను, ధనరాజ్, ప్రవీణ్, మణి, దినకర్,కుమార్ బద్వేలు రవి, పల్లేటి రాముడు, పగిడాల సుబ్బారెడ్డి, నూరి, మార్తల గురివి రెడ్డి, నాగేంద్ర, కామిశెట్టి బాబు, మోడంపల్లె రవి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపికి శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఆమోదం అభినందనీయం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ను శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏర్పాటు చేసే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి అమరావతి రాజధానిగా ప్రతిపాదించి కొన్ని రకాల పనులు కూడా నిర్వహిస్తే, అనంతరం 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారని వివరించారు. ప్రస్తుతం మార్చి 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరావతి ఏకైక రాజధాని అంటూ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపామని తెలిపారు. పార్లమెంటు లో బిల్లు పాస్ అయితే ఇక ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని అని వివరించారు. జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, జిల్లా టిడిపి కార్యదర్శి తలారి పుల్లయ్య, జిల్లా ప్రభుత్వాసు పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, పల్లా శంకర నారాయణ, నంద్యాల హరినాథ రెడ్డి పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఆమోదం అభినందనీయం

### టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి



చిట్వేలి ఏప్రిల్ 1మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను శాశ్వత రాజధానిగా కేంద్ర పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయమని తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో బుధవారం ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏర్పాటుచేసే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి అమరావతి రాజధానిగా ప్రతిపాదించి కొన్ని రకాల పనులు కూడా నిర్వహిస్తే, అనంతరం 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారని వివరించారు. ప్రస్తుతం మార్చి 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరావతి ఏకైక రాజధాని అంటూ తీర్మానం చేసి పార్లమెంటు కు పంపామని తెలిపారు. పార్లమెంటులో బిల్లు పాస్ అయితే ఇక ఏపీకి అమరావతే ఏకైక శాశ్వత రాజధాని అని వివరించారు. అమరావతి రాజధాని కోసం రైతులు త్యాగం చేసిన చరిత్రను పార్లమెంటులో తెలియజేసి బిల్లు పాస్ అవ్వడానికి కృషిచేసిన కూటమి ఎంపీలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, అమరావతి రైతులకు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులకు ముక్కా రూపానంద రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఆమోదం అభినందనీయం

### టిడిపి మండల నాయకులు రాజుకుంట నరసింహ



చిట్వేలి ఏప్రిల్ 1మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ను శాశ్వత రాజధానిగా కేంద్ర పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయమని తిరుపతి జిల్లా చిట్వేలి మండల టిడిపి నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఒక ప్రకటనలో బుధవారం ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏర్పాటు చేసే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి అమరావతి రాజధానిగా ప్రతిపాదించి కొన్ని రకాల పనులు కూడా నిర్వహిస్తే, అనంతరం 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారని వివరించారు. ప్రస్తుతం మార్చి 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరావతి ఏకైక రాజధాని అంటూ తీర్మానం చేసి పార్లమెంటు కు పంపామని తెలిపారు. పార్లమెంటులో బిల్లు పాస్ అయితే ఇక ఏపీకి అమరావతే ఏకైక శాశ్వత రాజధాని అని వివరించారు. అమరావతి రాజధాని కోసం రైతులు త్యాగం చేసిన చరిత్రను పార్లమెంటులో తెలియజేసి బిల్లు పాస్ అవ్వడానికి కృషిచేసిన కూటమి ఎంపీలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, అమరావతి రైతులకు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులకు రాజుకుంట నరసింహ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.